W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

16-9-2025







## మధిర నియోజకవర్గానికి
# జలకళ

- రైతుల కోరిక తీర్చిన డిప్యూటీ సీఎం భట్టి
- బయ్యారం.. జాలిముడిలకు నిధులపై హర్షం

మధిర నియోజకవర్గానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరో వరమిచ్చారు. నీటిపారుదల ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మరింత బలాన్నిచ్చే దిశగా పయనిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క పట్టుతో మరో లిఫ్ట్ మంజూరైంది.

08



08

# మణుగూరులో ఎమ్మెల్యే పర్యటన

- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఆశ్రమ పాఠశాలలో తనిఖీలు
- అదనపు గదుల నిర్మాణంపై ఆగ్రహించిన ఎమ్మెల్యే

మణుగూరు మండలంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం విస్తృతంగా పర్యటిం చారు. ఇందులో భాగంగా పట్టణంలోనే గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీలు చేశారు. తరగతి గదులు పాఠశాల ఆవరణ అదనపు గదుల నిర్మాణం పనులను పరిశీలించారు.



04

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదుగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, అటువంటి వారిపై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి)మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు అన్నారు.



02

# అదే వరుస.. రైతు గోస

## యూరియా కోసం.. పొద్దంతా పడిగాపులు

## జూలూరుపాడులో అన్నదాతల ఆవేదన

యూరియా కష్టాలతో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. జూలూరుపాడు మండలంలో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులు తెల్లవారుజాము నుండే బారులు తీరుతున్నారు. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల వద్ద చెప్పుల వరుసలు, రైతులు బారులు తీరి దర్శనమిస్తున్నారు. ఎంత పడిగాపులు కాచినా రైతు గోస తీరే పరిస్థితి కనుచూపు మేర కనిపించడం లేదని కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పొద్దంతా క్యూలైన్లలో నిల్చున్న కడకు ఒక్క యూరియా సంచి కూడా దొరకడం లేదని కొందరు రైతులు ఆవేదన చెందుతున్నారు.

జూలూరుపాడు,మహా

02
FOLLOW: @ANNTELUGU
16-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అదే వరుస తీరని గోస

## పొద్దంతా నిల్చున్న దొరకని సంచి... ఆగ్రహంతో రగిలిపోతున్న అన్నదాత



**జూలూరుపాడు, సెప్టెంబర్ 15, (మహా):** మండలంలో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులు తెల్లవారుజాము నుండే బారులు తీరుతున్నారు. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల వద్ద చెప్పుల వరుసలు, రైతులు బారులు తీరి దర్శనమిస్తున్నారు. ఎంత పడిగాపులు కాచినా రైతు గోస తీరే పరిస్థితి కనుచూపుమేర కనిపించడం లేదని కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పొద్దంతా క్యూలైన్లలో నిల్చున్న కడకు ఒక్క యూరియా సంచి కూడా దొరకడం లేదని కొందరు రైతులు ఆవేదన చెందుతున్నారు. యూరియా కొరత తీరుతుందని, రాష్ట్రానికి అన్ని మెట్రిక్ టన్నులు, ఇన్ని మెట్రిక్ టన్నులు వచ్చిందని, నేతలు ప్రగల్బాలు పలుకుతున్న క్షేత్రస్థాయిలో రైతులకు తీవ్రమైన తిప్పలు తప్పడం లేదు. ఈ క్రమంలో సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్ద రైతుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. కొందరు రైతులు పలుకుబడితో ముందస్తుగా టోకెన్లు తీసుకొని, మరల క్యూ లైన్ లలో టోకెన్లు పొందుతున్నారని తద్వారా మిగతా రైతులకు అన్యాయం జరుగుతుందని ఘర్షణకు దిగడంతో కాసేపు భయానక వాతావరణం ఏర్పడింది. దీంతో స్థానిక పోలీసులు వారిని వారించి సర్ది చెప్పడంతో రైతులు



శాంతించారు. దీనంతటికీ పాలక ప్రభుత్వమే కారణమని రైతులు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రెవిన్యూ కార్యాలయం ముట్టడి

## పెన్షన్ల పెంపు కోరుతూ తహశీల్దార్‌కి వినతి పత్రం

**జూలూరుపాడు, సెప్టెంబర్ 15, (మహా):** ఎమ్మార్పీఎస్, చేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు చెంగల గురునాథం పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేయూత పెన్షన్ దారులకు 4000 లు వికలాంగులకు 6000 లు పెంచుతామని, ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్నా నేటికీ పెన్షన్లు పెంచకపోవడం సిగ్గుచేటు అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారు 2 నెలలుగా రాష్ట్రంలో ఫెన్షన్ ల పై యుద్ధం జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ టి శ్రీనివాస్ కి పెన్షన్ల పెంపు కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల బాధ్యుడు దెబ్బెందుల సాయి కుమార్, వీహెచ్పీఎస్ నాయకులు బిక్షం, బాలు, గార్లపాటి కృష్ణ, చేయూత పెన్షన్ దారులు, సృజన్, వెంకట్, వికాస్, బద్రి, శివకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫోటో కెమెరాల ప్రదర్శన పత్రికను ఆవిష్కరించిన ఎస్సై జగదీష్

**తిరుమలాయపాలెం,మహా:** తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో సెప్టెంబర్ 19,20, 21వ తేదీల్లో జరుగు నూతన ఫోటో కెమెరాల ప్రదర్శన పత్రికను ఎస్సై కూచిపూడి జగదీష్ సోమవారం మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్ లతో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ మరియు వీడియో గ్రాఫర్స్ జిల్లా కమిటీ ప్రచార కార్యదర్శి బోడపట్ల సతీష్,మండల అధ్యక్ష, కార్యదర్శులు బాపు సింగ్,దారమళ్ళ శంకర్, కోశాధికారి జావిద్ పాషా, ఫోటోగ్రాఫర్లు కొండమీద మహేష్,బిక్కన్ పాషా,రాము, సలీం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హిందీ ఇంజనీర్స్ డే వేడుకలు

**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం, భారత రత్న డా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు తాహర్ పాషా, కృష్ణవేణిలు హిందీ భాష గొప్పతనం పై వ్యాసరచన, ఎలక్ట్రిషన్ కాంపిటీషన్ నిర్వహించగా, విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కళ్యాణి మాట్లాడుతూ హిందీ భారతదేశ రాజ్యభాష మాత్రమే కాక, అంతర్జాతీయ భాష అని విద్యార్థులు దీన్ని నేర్చుకొని ప్రాముఖ్యతను చాటి చెప్పాలని సూచించారు. అలాగే విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డేగా జరుపుకుంటున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎం వేణు మాట్లాడుతూ హిందీని కష్టంగా భావించకుండా తరగతి గదిలో ప్రతిరోజూ మాట్లాడేలా విద్యార్థులు అలవాటు చేసుకోవాలని సూచించారు. విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకుంటూ విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప ఇంజనీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏరియా జీఎం దుర్గం రాంచందర్, డీజీఎం పర్సనల్ రమేష్, కళ్యాణ్ కుమార్, దయానంద్, లక్ష్మీతో పాటు అనేక మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కారేపల్లి క్రాస్ రోడ్ సైడ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు



**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ (రామలింగాపురం)లో నూతనంగా సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు ఆదివారం ప్రతిపాదనలు రూపొందించారు.గత నెల 28వ తేదీన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ లు స్థానికుల అభ్యర్థన మేరకు గ్రామంలో పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు.సైడ్ కాలువల నిర్మాణానికి అయ్యే వ్యయ ప్రతిపాదనలను సంబంధిత అధికారులతో రూపొందించి తనకు పంపించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎంపీపీ,జడ్పిటిసి, ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణకు సూచించారు. దీంతో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ)రాజ శేఖర్,వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ లు కారేపల్లి క్రాస్ రోడ్ ను సందర్శించి సైడ్ కాలువలకు కొలతలు వేశారు.సంబంధిత ప్రతిపాదనను ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాందాస్,మాజీ వార్డు సభ్యుడు సిద్ధంశెట్టి నాగయ్య,బిఆర్ఎస్ యూత్ నాయకులు షేక్ సైజన్,సురభి సాగర్, షేక్ పెద్ద పాష,గ్రామ పెద్దలు కంసాని వెంకన్న,అనుముల నర్సయ్య,సైజన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల కేంద్రానికి చెందిన తురక సర్వేశ్వరరావు(41) కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.దీంతో 2000-01 సంవత్సరంలో కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన మిత్ర బృందం సోమవారం మృతుడు సర్వేశ్వర రావు కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించారు.వాట్సాప్ వేదికగా స్నేహితులంతా నగదును సేకరించి మొత్తంగా వచ్చిన రూ.14,600లు కుటుంబ సభ్యులకు అందించారు. చదువుకునే సమయంలో సర్వేశ్వరరావు స్నేహితులతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారిని ఓదార్చారు.అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ మృతుడు సర్వేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశాడు.ఈ కార్యక్రమాలలో మృతుని మిత్రులు జిట్టబోయిన శ్రీనివాసరావు,పెద్దమ్మ మల్లేష్,కేలోతు నరేష్,జూపల్లి వెంకటరమణ, షరీఫ్,జంగా మధు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు ఖలీల్ ఉల్లా ఖాన్, మృతుని కుల పెద్దలు తురక రాంబాబు, తురక రవి,కోటి, శ్రీనివాసరావు,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన బిడ్డకు అరుదైన గౌరవం



**కారేపల్లి, మహా:** సింగరేణ మండల పరిధిలోని తొడిదల గూడెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన పేదింటి బిడ్డ ఎట్టి ప్రియకు అరుదైన గౌరవం దక్కింది. బీఈడీలో యూనివర్సిటీ స్థాయి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి నందుకుగాను మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రియకు గోల్డ్ మెడల్ అవార్డును ప్రకటించింది.మారుమూల గిరిజన గ్రామం ఆదివాసి కుటుంబంలో జన్మించిన ప్రియ తండ్రి ఎట్టి రమణ చిన్న తనలోనే మృతి చెందాడు. అప్పటినుండి ఆమె తల్లి ఎట్టి కోటేశ్వరి కూలి పని చేసుకుంటూ ప్రియను చదివించింది. ప్రియ ఒకటి నుండి 8వ తరగతి వరకు ఇల్లందు సింగరేణి కాలరీస్ పాఠశాలలో,9,10 తరగతులు గుండాల మండలం కాంచనపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో,ఇంటర్ ఇల్లెందులోని గిరిజన గురుకుల కళాశాలలో,డిగ్రీ ఖమ్మం జిల్లా తనికెళ్లలోని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో,బీఈడీ నల్గొండలోని డీవీఎం కళాశాలలో (కౌన్సిలింగ్ ద్వారా ప్రభుత్వ కోటాలో), పోస్ట్ గ్రాడ్యుయేట్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్(హన్మకొండ) లో అభ్యసించింది.పేద గిరిజన ఆదివాసి బిడ్డ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బంగారు పతకం సాధించడం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు ప్రియను అభినందించారు.



# అక్రమ కేసులు ఎత్తివేయాలి

**కారేపల్లి, మహా:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదుగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, అటువంటి వారిపై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి)మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు అన్నారు.సింగరేణి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అన్నారు.ఇటీవల కొనిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావు,కెమెరామెన్ నాగరాజు,లైవ్ టెక్నీషియన్ లపై పోలీసులు అడ్డుకొని అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు.ప్రజా సమస్యలను అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అన్నారు.జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వ్యక్తివేయాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక శివాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఏపూరి లక్ష్మీనారాయణ,కొండపల్లి వెంకటేశ్వర్లు,అనంతారపు వెంకటాచారి,పాలిక శ్రీనివాస్, బాదావత్ రాము నాయక్, తేళ్ల శ్రీనివాసరావు,భానోత్ బాలు నాయక్, పగడాల నాగేశ్వరరావు, నాయక్,కందుల ప్రసాద్, జంగా నరేష్,కేతిమల్ల సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండల నూతన మెకానిక్‌ల కమిటీ ఎన్నిక



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల ఎలక్ట్రిషన్లు,మోటార్ మెకానిక్ ల నూతన కమిటీని సోమవారం ప్రకటించారు. సింగరేణి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ నూతన మండల కమిటీని అధ్యక్షులుగా భోగిళ్ళ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా షేక్ ఖాజావలి, కార్యదర్శిగా కేత మల్ల శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శిగా కుమ్మరి నవ కిషోర్, కోశాధికారిగా వేములపల్లి కృష్ణ ప్రసాద్,ప్రచార కార్యదర్శులుగా కే. పృథ్వీరాజ్,షేక్ మజీద్ పాషా,యాకూబ్ పాషా,సలహా దారులుగా బొందల వెంకటేశ్వర్లు, భూక్య హుస్సేన్,పిట్టల నాగరాజు,. మీరాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగనున్నట్టు తెలిపారు. ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు,మోటార్ సైకిల్ మెకానికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎలక్ట్రీషియన్లు,మోటార్ సైకిల్ మెకానికులు పాల్గొన్నారు.

# నిరుపేదల కుటుంబాలకు అండగా మంత్రి భరోసా



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 మహా:** నిరుపేదల కుటుంబాలకు అండగా మంత్రి శ్రీనివాసరెడ్డి భరోసా కల్పిస్తున్నారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు సోమవారం పీఆర్ఎస్ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సహాయం ను అందించారు. మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...నిరుపేదల సంక్షేమం కోసం మంత్రి శ్రీనివాసరెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, పెంటమళ్ల పుల్లమ్మ, వెంకన్న, కొమ్మినేని శ్రీదేవి, 'వెంకటరెడ్డి, కొచ్చేర్ల శ్రీనివాసరావు, రాయపూడి నవీన్. కడియాల సరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా సేవలు విస్తృతం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 మహా :** మండలం లోని వివిధ గ్రామాలలో పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ప్రభుత్వ "పాఠశాలల విద్యార్థులకు సోమవారం షూ... సాక్కులను అందించారు. అమ్మగూడెం లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు, మాజీ సర్పంచ్ గందు సతీష్, ప్రధానోపాధ్యాయులు టి.వెంగళరావు తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ దయాకర్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ట్రస్టు ఆధ్వర్యంలో గత కొన్నేళ్లగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం ను అన్ని రకాలు గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో మౌళిక సదుపాయాలు కల్పించటంతో పాటు, ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, రాయపూడి నవీన్, ఆరెకట్ల గురవయ్య, నంబూరి రామారావు, బొందయ్య, వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెగ్రిపోతుల సత్యనారాయణ, మైశా శంకర్, కడియాల నరేష్, వాకా శ్రీనాథ్. వేగినాటి లక్ష్మినర్సయ్య, ఏడుకొండలు, మోర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్స్‌ను వెంటనే పెంచాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 మహా :** కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా పెన్షన్లు వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ తోళ్ల సురేష్ డిమాండ్ చేశారు. పింఛన్లు వెంటనే పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



## బౌద్ధక్షేత్రం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 మహా :** బౌద్ధక్షేత్రం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ను రూపొందించినట్లు పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ పేర్కొన్నారు. స్థానిక బౌద్ధక్షేత్రం ను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నేపథ్యంలో చరిత్రకారులతో సోమవారం బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. బౌద్ధక్షేత్రం పరిసర ప్రాంతాలలో చారిత్రక ఆనవాళ్ల కోసం తవ్వకాలు చేపట్టిన ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం చరిత్రకారులతో ప్రత్యేకంగా చర్చించారు. అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి కోసం నిధులు కూడ మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే బౌద్ధక్షేత్రం కు పర్యాటకంగా మరింత ప్రాధాన్యత పెరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర కారులు అరవింద్, కె.శ్రీనివాస్, చారిత్రక బృందం సభ్యులు పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంచాలని దివ్యాంగులు ధర్నా

**తిరుమలాయపాలెం, మహా:** దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో దివ్యాంగులు నినాదాలు చేస్తూ పెన్షన్ పెంపు కోసం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు, వితంతువులకు, ఇతర పెన్షన్ దారులకు రూ.2000 నుంచి రూ.4000, వికలాంగులకు రూ.4000 నుంచి రూ.6000 పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 22 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో



రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలుగా పెన్షన్ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో. వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు అజ్మీర భారతి, మండల మహిళా అధ్యక్షురాలు. షేక్ సైదాబీ,ఏనుగంటి శైలజ, ఐతరాజు లక్ష్మి, బాలయ్య ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వెంకన్న, వంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## భీమునిగుండం కట్టను మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దాలి

**అశ్వాపురం.మహా:** భీముని గుండం కట్ట దగ్గర కోతకు గురి అయిన ప్రాంతాన్ని పరిశీలించిన మాజీ సర్పంచ్ మద్రి మల్లారెడ్డి మరియు నాయకులు పగడాల కరుణాకర్ రెడ్డి,సురకంటి ప్రభాకర్ రెడ్డి కాకతీయుల కాలం నాటి సుప్రసిద్ధం నీటి వనరైన తుమ్మలచెరువు కింద గల భీముని గుండం ద్వారా కుందార కాలువ కింద గల ఆయకట్టు సుమారు 1250 ఎకరములకు నీటిని పంపించే భీముని గుండం కట్టని బలిష్టంగా



తయారుచేసి ఆ కట్టని మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ భీమునిగుండంలో మండుటెండలో వేసవికాలంలో కూడా నీళ్లు ఉండి జంతువులకు పశుపక్షాయులకు దప్పిక తీరుస్తూ, భీముని గుండం దగ్గరికి వచ్చిన పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండటం వలన ఈ గుండంను మినీ ట్యాంక్ బండ్ చేయాలని, అలాగే తుమ్మలచెరువు తూములు తీసినప్పుడు భీముని గుండం కట్ట బలహీనంగా ఉండటం వలన గుండం కట్ట ఎప్పుడు తెగుద్దని ఆయకట్టు రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు. కాబట్టి ఈ గుండం కట్టను బలిష్టంగా తయారుచేసి పర్యాటకుల కొరకు మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం... ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్రిమల్లారెడ్డి టీజేఎస్ జిల్లా నాయకులు పగడాల కర్ణాకర్ రెడ్డి ,,టీజేఎస్ మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్ రెడ్డి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 14 మంది జీపీవోలు విధులలో చేరిక

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 మహా:** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారులు (జీపీవో) లు సోమవారం విధులలో చేరారు. మండలం లోని మొత్తం 15 క్లస్టర్స్ కు గాను 15 మంది నియమించారు. కాగా తొలి రోజు 14 మంది జాయిన్ అయ్యారు. వీరంతా తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు కు రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ క్లస్టర్ వారీగా జీపీవో లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ ఆలస్యం మధు సుధన్ రావు అల్లం రవి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలపై తహసీల్దార్‌కు వినతి పత్రం

**అశ్వాపురం, మహా:** వికలాంగుల సమస్యలపై అశ్వాపురం తహసీల్దార్ కు ఎమ్మార్పీఎస్ నాయకుల సారధ్యంలో వినతిపత్రం అందజేస్తున్న వికలాంగులు..







మొండికుంట గ్రామ సమీపంలో కారును ఢీకొట్టిన లారీ ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు
108 లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**అశ్వాపురం, మహా**

# బిజెపి విధానాలను తిప్పి కొట్టడమే ఏచూరికి ఘనమైన నివాళి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 మహా:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టడమే సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బోదులబండ గ్రామంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం చింతలపాటి భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు అడ్డుకట్ట వేయడంలో సీతారాం ఏచూరి విశేషమైన కృషి చేశారన్నారు. బిజెపి మతోన్మాదాన్ని ఎదుర్కోవడంతోపాటు భారత రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడేందుకు లౌకిక పార్టీలను ప్రజలను ఐక్యం చేయడంలో ఏచూరి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. నేడు ఆయన లేకపోవడం పార్టీ అభివృద్ధికి, జాతీయ రాజకీయాలకు తీరని లోటన్నారు. సీతారాం ఏచూరి ఆశయ సాధనలో భాగంగా ప్రతి కార్యకర్త ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం అధ్యయనం చేయాలని, సైదాంతిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. సీతారాం ఏచూరి పోరాటస్ఫూర్తితో బిజెపి మతోన్మాదాన్ని ఎదుర్కొనేలా భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థలను పటిష్టం చేసేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కొరదల సీతారాములు, అనంతు ఎల్లయ్య, పొట్టపింజర పుల్లయ్య, గుండు వీరభద్రం, ముంద్రా మధు, కండక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, చింతలపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.




# మిట్టగూడెం కళాశాలలో ఎన్‌సీసీ రక్తదాన శిబిరం

**అశ్వాపురం.మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిట్టగూడెం,తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో, తెలంగాణ 11వ ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) ఖమ్మం బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో సోమవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లతో పాటు అధికారులు మొత్తం 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. విద్యార్థులు, అధికారులు సమాజ సేవలో భాగమై రక్తదానం చేయడం విశేషం.రక్తదానం మహాదానం %-% ఒక చుక్క రక్తం ప్రాణాలకు రక్షణ అన్న భావనతో యువ క్యాడెట్లు ముందుకు రావడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులు మాత్రమే కాకుండా అధికారులు కూడా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. శివకుమార్, ఎన్‌సీసీ క్యాంపు పరిపాలనాధికారి నవీన్ యాదవ్, క్యాంపు అధికారి సంజయ్, అశ్వాపురం వైద్య సిబ్బంది, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామ పంచాయతీ లో ప్రాథమిక పాఠశాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్

# నిజాం నవాబు, రజాకార్లను తరిమి కొట్టిన ఘనత కమ్యూనిస్టులది

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 మహా:** తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం,రజాకార్ల ను తరిమికొట్టిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీది అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం నేలకొండపల్లి సిపిఐ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రము లోని అమరజీవి కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడారు.... నిజాం నవాబు, రజాకార్ల ను, జమీందార్లు లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీది అన్నారు. రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి,మగ్దూం మోహినోదన్ పిలుపు తో ప్రజాలంతా నిజాం కు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర నేటి తరం విద్యార్థులకు తెలియజేసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఆనాడు కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య ను పట్టిస్తే 10000 రూపాయల ను బహుమతి గా ఇస్తామని నిజాం ప్రభుత్వం ప్రకటించింది అని గుర్తు చేశారు. రజాకార్ల కు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాయుధ పోరాటం లో తన వంతు పాత్రను పోషించిన గొప్ప నాయకుడు కర్నాటి అని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం లో క్రియాశీలక పాత్ర ను పోషించిన ఘనత కర్నాటి కృష్ణయ్య ది అని తెలిపారు. అయన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు,వెంపటి సురేందర్,



సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాస్ రావు,మండల కౌన్సిల్ సభ్యులు చావ గణపతి రావు, ఆలేటి మహేష్, తమ్మిశెట్టి మమత, కుంచం బిక్షం, బాలిన కృష్ణంరాజు, కాశబోయిన అయోధ్య, అబ్దుల్ సత్తార్, రావెల కృష్ణయ్య, వల్లాల కృష్ణ, వాసంశెట్టి వెంకటేశ్వర్లు, అనంత పుల్లయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, చిలువేరు రేణుబాబు, కనకబండి కృష్ణయ్య, చెన్నబోయిన మల్లయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

**మణుగూరు, మహా:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడిలో భాగంగా సోమవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డయాలసిస్ రోగులు, బీడీ కార్మికులు, గీత కార్మికులకు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి 21 నెలల గడిచినా ఇప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. వికలాంగులకు రూ.6 వేలు, వితంతువులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు రూ.4 వేలు, డయాలసిస్ రోగులకు రూ.6 వేలు, బీడీ కార్మికులకు, గీత కార్మికులకు రూ.4 వేలు ఇవ్వాలనే వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లు ప్రతి నెలా 1వ తేదీన ఇంటి వద్దకే అందజేస్తున్నారని, తెలంగాణలో మాత్రం పింఛన్లు వంచనగా మారాయని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రెండు లక్షల వరకు సాయం చేస్తామని చెప్పిన హామీలూ నెరవేరలేదన్నారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులను కష్టాల్లోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసేవన్నీ మోసపూరితమని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్ము హుస్సేన్, ఉసికెల కొండయ్య, మండల నాయకులు బొమ్మల వెంకన్న, వీహెచ్పీఎస్ నాయకుడు శంకర్, వృద్ధులు కౌసల్య, యశోద, రావులమ్మ, రాధమ్మ, అనిత, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు

## కార్మికులకు సొంత ఇల్లు పథకం అమలు చేయాలి



**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మణుగూరు పీకే ఓసి-2లో సోమవారం నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో యాజమాన్యం నిర్లక్ష్యంపై కార్మికుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ సందర్భంగా యూనియన్ అడిషనల్ జనరల్ కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ.. స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లను యాజమాన్యం ఇప్పటికీ అమలు చేయకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. సొంత ఇల్లు పథకాన్ని వెంటనే అమలు చేయాలని, మెడికల్ బోర్డు గతంలో జరిగిన విధంగానే నిర్వహించాలని, వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం వాటాను కార్మికులకు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేశారు. ఈపీ ఆపరేటర్ల ప్రమోషన్లపై సర్క్యులర్ జారీ చేయకపోగా, కొత్త ట్రాన్స్‌ఫర్ విధానం అమలు అన్యాయమని దాన్ని రద్దు చేయాలని కోరారు. డిస్మిస్ అయిన కార్మికులకు అవకాశం ఇవ్వాలని, మారుపేరుతో ఉన్న ఉద్యోగుల పిల్లలకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రాజెక్టులను ప్రైవేటు వారికి అప్పగించే ప్రభుత్వ, యాజమాన్య ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు. మణుగూరు ఏరియాలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, పీకే ఓసి-2 డిప్ సైడ్ అనుమతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, యాజమాన్యం స్పందించకపోతే కార్మికులను ఐక్యం చేసి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామనీ హెచ్చరించారు. తదుపరి వారు ఓసీ-2 బేస్ వర్క్ షాప్‌ను సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని రోడ్డు, తాగునీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఎంవి రాం నరసయ్య, మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, ఆదెర్ల సురేందర్, బి.సురేంద్రరావు, శనిగరపు కుమారస్వామి, బి రవి, సాయి ప్రకాష్ చారి, రత్నం శివకుమార్, రాజందర్ నాగుల సతీష్, జానకి ప్రసాద్, కళ్యాణం రవి, గౌస్ పాషా, ప్రవీణ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గౌసుద్దీన్ ఆర్థికసాయం



**కారేపల్లి, మహా :** అనారోగ్యం తో మృతి చెందిన కారేపల్లి ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వర రావు కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ ఆర్థిక సాయం అందించారు. సోమ వారం సర్వేశ్వరరావు సంస్మ రణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గౌసుద్దీన్ సర్వేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ఆర్పించారు. మృతునికి కుటుంబానికి రూ.5వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తన వంతు సాయం చేస్తున్నట్లు తెలిపారు. సాయం అందించిన గౌసుద్దీన్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, తురక రాంబాబు, తురక నారాయణ, తురక రవి, తురక కోటి, బర్మావత్ కోటి, కుర్ర శ్రీనివాసరావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## గిరిజన గ్రామాల వినతులు



**మణుగూరు, మహా :** మణుగూరు మండల ప్రజావాణి కార్యక్రమంలో బుగ్గ, ఖమ్మం తోగు, బుడుగుల వలస ఆదివాసి గ్రామాల గిరిజనులు సోమవారం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో పాల్గొన్న తాసిల్దార్ అద్దంకి నరేష్ కు వినతి పత్రం అందజేసి వారి గోడును వినిపించారు. తరాలు మారినా రోడ్డు దుస్థితి మాత్రం మారలేదని, కనీస రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు విన్నవించారు. మణుగూరు నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో బుగ్గ, అక్కడి నుంచి మరో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఖమ్మం తోగు, అలాగే బుడుగుల గ్రామం ఉన్నాయని. ఈ మూడు గ్రామాల్లో కలిపి సుమారు 180 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. విద్య, వైద్యం, నిత్యావసరాలు కోసం మణుగూరుకు రాకపోకలు తప్పనిసరైందన్నారు. రహదారులు సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలంలో గర్భిణీ స్త్రీలు, రోగులను ఆస్పత్రికి తరలించడం కష్టసాధ్యమవుతుందని వారు వాపోయారు. ద్విచక్రవాహనాలు తరచుగా జారి ప్రమాదాలు జరుగుతున్నాయని, అంబులెన్స్ కూడా గ్రామాలకు చేరుకోలేని పరిస్థితి ఉందని వివరించారు. పీకే ఓసీ సెక్షన్-2, కొండాపురం భూగర్భ గని రహదారి పక్కా రహదారిని మరో మూడు కిలోమీటర్ల పాటు కొనసాగిస్తే బుగ్గ వరకు సౌకర్యం కలుగుతుందని, బుగ్గ నుండి ఖమ్మం తోగు, బుడుగుల వరకు రహదారి నిర్మిస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు దీర్ఘకాలిక సమస్యగా గుర్తించి రహదారి నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శెట్టిపల్లి బాలరాజు, శెట్టిపల్లి గోపాల్, వట్టం బిక్షం, వట్టం సారయ్య, శెట్టిపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎం పి ఓ పలనాటి వెంకటేశ్వర్లు తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
16-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మణుగూరులో ఎమ్మెల్యే పర్యటన

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. ■ ఆశ్రమ పాఠశాలలో తనిఖీలు ■ అదనపు గదుల నిర్మాణంపై ఆగ్రహించిన ఎమ్మెల్యే

**మణుగూరు, మహా :** మణుగూరు మండలంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా పట్టణం లోనే గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీలు చేశారు. తరగతి గదులు పాఠశాల ఆవరణ అదనపు గదుల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిధులు మంజూరైనప్పటికిని పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం అసంపూర్తిగా ఆగిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.90 లక్షల నిధులతో నాడు మంత్రి పొంగిలేటి శంకుస్థాపన చేసి నిధులు మంజూరు చేస్తే ఇప్పటివరకు పనుల్లో ఎటువంటి పురోగతి లేదని కాంట్రాక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐ టి డి ఏ అధికారులకు వెంటనే ఫోన్ చేసి మండిపడ్డారు. నిధులు ఉన్నప్పటికినే నిర్మాణం పనులు పూర్తి చేయకపోయినా కాంట్రాక్టర్ కు చేసిన అగ్రిమెంటును రద్దు చేయాలని, తక్షణమే మరొక కాంట్రాక్టర్ కు నిర్మాణ పనులు కేటాయించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మొత్తం పరిశీలించిన ఎమ్మెల్యే పాయం గదుల కిటికీలకు జాలీలు లేకపోవడాన్ని గమనించిన హాస్టల్ వార్డెన్ ను జాలీలు పెట్టకపోవడానికి గల కారణమేంటని అడిగారు అనంతరం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదుతో కలిసి పర్యటించి రూ 90 లక్షల నిధులతో చేపట్టనున్న నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా నాయుడు కుంట కట్ట అభివృద్ధి కట్టపై రూ.5 కోట్లతో సిసి రోడ్డు, విద్యుత్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు పీ నవీన్, శివ సైదులు, ఎండి రహీం, సురేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీఓ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఇంజనీర్లు పాత్ర దేశ అభివృద్ధిలో కీలకం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, మహా:** మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఇంజనీర్స్ డే వేడుకలను సోమవారం మణుగూరులోని ప్రజాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి పథంలో పయనించడానికి ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, వారి నిర్మాణాలు, ప్రణాళికలు, వనరుల వినియోగంలో కట్టడంలా నిలుస్తారన్నారు. సమాజ పురోగతికి ఇంజనీర్లు పునాది రాళ్లవంటివారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ డీఈ రమేష్, ఏఈ సక్రూలను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి పూలబొకేలు అందజేశారు. ఇంజనీర్లు సమాజం కోసం మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు పీ నవీన్, శివ సైదులు, రహీం పాషా మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గానికి జలకళ



## రైతుల కోరిక తీర్చిన డిప్యూటీ సీఎం భట్టి

### బయ్యారం.. జాలిమూడిలకు నిధులపై రైతుల హర్షం

**మధిర మహా:** మధిర నియోజకవర్గంలో వ్యవసాయ రంగం అభివృద్ధి పథంలో మరొక ముందడుగు పడింది. నీటిపారుదల ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మరింత బలాన్నిచ్చే దిశగా పయనిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రేరణతో తాజాగా మంజూరైన నిధులు రైతులకు కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయి. బయ్యారం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రూ. 3 కోట్లు 34 లక్షలు కేటాయించబడింది. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలకు నీరు అందే అవకాశం ఉండటంతో స్థానిక రైతాంగానికి ఇది శుభవార్తగా నిలిచింది. జాలముడి ప్రాజెక్టు రిపేర్ కోసం రూ. 5 కోట్లు 23 లక్షలు మంజూరయ్యాయి. దీని ద్వారా సాగు నీటి సమస్యలు తగ్గి, పంటలు చేతికి వచ్చే సమయానికి నేటి సమస్య తీరే అవకాశం ఏర్పడనుంది. మధిర నియోజకవర్గంలో వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలవాలని సంకల్పంతో నీటిపారుదల రంగాన్ని మరింత బలోపేతం చేయడమే భట్టి విక్రమార్క లక్ష్యం. ఈ నిధుల కేటాయింపులు ఆ దిశగా తీసుకున్న మరో పెద్ద అడుగుగా చెప్పుకోవచ్చు. పంటలపై ఆధారపడే రైతులు ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ, ప్రభుత్వం పట్ల తమ కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టులు పూర్తిగా వినియోగంలోకి వస్తే, మధిర నియోజకవర్గం "అన్నపూర్ణ" ప్రాంతంగా మరింత పటిష్టంగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకుగాను ఈ ప్రాంత రైతాంగం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజ్యస్తున బండారు నరసింహారావు మధిర మార్కెట్ చైర్మెన్